
ఎన్ఎస్టీఎల్‌లో జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేస్తున్న డైరెక్టర్ అబ్రహం వర్గీస్


పాతగోపాలపట్నంలో వందన సమర్పణ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


ఎన్ఎస్టీఎల్ డైరెక్టర్ జనరల్ కార్యాలయం ఆవరణలో..


యల్లపువానిపాలెం పాఠశాలలో..


జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న 40వ వార్డు కార్పొరేటర్ నాగేశ్వరరావు

మురిసిన మువ్వన్నెల పతాక

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం

పశ్చిమ నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండాను ఎగురవేసి దేశభక్తి చాటుకున్నారు. కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. సమర యోధులను త్యాగాలను అతిథులు వివరించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

గోపాలపట్నం: ఎన్ఎస్టీఎల్‌లో డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ జాతీయ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ, రక్షణ, అంతరిక్ష ఆవిష్కరణల్లో దేశం శరవేగంగా పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

➡ ఎన్ఎస్టీఎల్ డైరెక్టర్ జనరల్ కార్యాలయం వద్ద డీఆర్‌డీవో డైరెక్టర్ జనరల్(నేవల్ సిస్టమ్స్, మెటీరియల్స్) డాక్టర్ ఆర్‌వీ హర ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌కె ఫాణిగ్రాహి, కె సంగీత, రెడ్డి పాల్గొన్నారు.

➡ విశాఖ విమానాశ్రయంలో ఇన్‌చార్జి డైరెక్టర్ ఎన్. పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన జవాన్లకు జ్ఞాపికలు అందించారు.

➡ జీవీఎంసీ 91వ వార్డు పాతగోపాలపట్నంలో 91వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఆళ్ల పైడిరాజు, 92వ వార్డు అధ్యక్షుడు గొర్లె అప్పలస్వామి నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చుక్క పైడిరాజురెడ్డి, రేఖ, ఉషా రాణి పాల్గొన్నారు.

➡ జీవీఎంసీ 89వ వార్డులోని పలు పాఠశాలలు, సచివాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. పదోతరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రత్నమాల, వేణుపాల్, సన్యాసిరావు పాల్గొన్నారు.

➡ ఎన్‌పీడీ రెసిడెన్షియల్ కాలనీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ దివాకర్ జయంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

➡ జీవీఎంసీ 88వ వార్డు నరవ బెహరా విద్యా సంస్థల్లో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ పట్నాయక్ జెండాను ఆవిష్కరించారు.

➡ సింహాచలం రైల్వే స్టేషన్‌లో చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటరావు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్టేషన్ బుకింగ్ ఇన్‌చార్జి మహేష్, బుకింగ్ సూపర్‌వైజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


జెండాకు సెల్యూట్ చేస్తున్న అధ్యాపకులు


మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ మేయర్ శ్రీధర్


జాతీయ జెండాకు వందనం చేస్తున్న డాక్‌యార్డు కేటీబీ నాయకులు


ప్రతిభ పాఠశాల వద్ద జెండా ఎగరవేస్తున్న తహసీల్దార్


జాతీయ జెండాకు గౌరవవందనం చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు, తహసీల్దార్ రమేష్


కాలనీవాసులను సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

➡ నరవలో విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఇన్‌కమ్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ ఇజ్జాడ మధుసూదనరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. 120 మీటర్ల పొడవైన జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు.

త్రివర్ణ పతాక రెపరెపలు

విశాఖ విద్య: జీవీఎంసీ 52వ వార్డు మద్దిపాలెం వుడాలే అవుట్ గ్రీన్ బెల్ట్‌లో హెల్తీ వాకర్స్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నగర మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అలాగే ఢిల్లీ పబ్లిక్ స్కూల్, గౌరీనగర్, శాంతినగర్ పార్క్ తదితర ప్రాంతాల్లో శ్రీధర్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఈటి సత్యనారాయణ, అంతర్జాతీయ వాకర్స్ సభ్యులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

➡ డాక్‌యార్డ్ కేటీబీ కళాక్షేత్రంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు జెండా ఆవిష్కరించారు. పలువురికి శాశ్వత సభ్యత్వ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బత్తుల చిరంజీవి, కార్యదర్శి విజనగిరి భాస్కర రావు,అడిషనల్ జనరల్ సెక్రటరీ యాతం రాజ్ కుమార్, కోశాధికారి గనిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

➡ గోపాలపట్నం తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో తహసీల్దార్ సి.హెచ్.వి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బి.రమణ, డిప్యూటీ తహసీల్దార్ సువర్ణ బాయి, మాజీ కార్పొరేటర్ మళ్ల అప్పారావు పాల్గొన్నారు.

➡ జీవీఎంసీ 52వ వార్డు మద్రి పాలెం ఉడాలే అవుట్-చిల్డ్రన్ పార్క్‌లో కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు విజయ భాస్కర్, ప్రేమ్ జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

స్వాతంత్ర్య స్ఫూర్తి.. హోరెత్తిన దేశభక్తి

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు సింధియాన్యూకాలనీలోని పాఠశాల, ఏకేసీకాలనీలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

➡ జీవీఎంసీ 62వ వార్డు పరిధిలోని దుర్గానగర్, ఎస్సార్‌కాలనీ, త్రినాథపురం, టీడీపీకాలనీ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు భీశెట్టి గణేష్, ఉమ్మిడి చంటి, చింతా ప్రభాకర్, మసేనమ్మ, పరశురామ్, శివ పాల్గొన్నారు.

➡ జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొటాన్న రవి, పూండీ మల్లేష్, లోకొండ అప్పారావు, యలగాడ రాజు పాల్గొన్నారు.

➡ జీవీఎంసీ 63వ వార్డు చింతల్లోవలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నా జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు.

➡ నౌసేనబాగ్‌లోని కేంద్రీయ విద్యాలయం 01లో ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ మైంగి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు దేశభక్తి, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్, జి.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడలో ..

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలోని పలు వార్డుల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 61వ వార్డు ఆర్‌కే పురంలోని సేవామార్గం వద్ద యువత వంద అడుగుల జాతీయ జెండాను కట్టి దేశభక్తిని చాటుకున్నారు.

➡ 59వ వార్డు ములగాడ తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్ గణబాబు జెండా ఎగరవేశారు. తహసీల్దార్ రమేష్, ఆర్‌ఐ దివ్య, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

➡ 59వ వార్డు లేబర్ జంక్షన్ వద్ద వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, పెంటారావు జెండా ఎగరవేశారు.

➡ స్థానిక ప్రతిభ పాఠశాల వద్ద తహసీల్దార్ రమేష్ జెండా ఎగరవేశారు. ప్రిన్సిపాల్ తోనంగి వెంకటరమణి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

➡ 58వ వార్డు గుల్లలపాలెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వార్డు పార్టీ అధ్యక్షుడు కృష్ణ, సాల్మన్‌రాజు తదితరులు జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను సత్కరించారు. శ్రీహరిపురం జీవీఎంసీ పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు టీడీపీ వార్డు అధ్యక్షుడు కోరాడ శ్రీనివాస్ నగదు అందించారు.

➡ శ్రీహరిపురం వద్ద గల స్వామి వివేకానంద పాఠశాలలో దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి.

➡ 60వ వార్డు శ్రీహరిపురం, గుల్లలపాలెం వుడా కాలనీ వద్ద జరిగిన కార్యక్రమాల్లో కార్పొరేటర్ పి.వి.సురేష్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనీల్‌కుమార్ తదితరులు జెండా ఎగరవేశారు.

➡ 61వ వార్డు మల్కాపురం వద్ద గల వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో పార్టీ వార్డు అధ్యక్షుడు పిలక రామ్మోహన్‌రెడ్డి, ఇసుక రెడ్డి, చట్టి నూకరాజు, భోగవల్లి నాగభూషణం, అనంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలు పరిశ్రమలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకులు

➡ హెచ్‌పీసీఎల్ (విశాఖ రిఫైనరీ)ఆవరణలో సంస్థ ఈడీ ఆర్.రామకృష్ణన్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా 18 మంది ఉద్యోగులకు ఉత్తమ సర్వీస్ అవార్డులు అందించారు.కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండింగ్ అధికారి దేవగన్,సీజీఎం(హెచ్ఆర్) కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

➡ కోరమాండల్ సంస్థ ఆవరణలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ (మ్యాన్‌ఫ్యాక్చరింగ్) సీహెచ్.శ్రీనివాసరావు జెండా ఎగుర వేశారు. సంస్థ ఉన్నతాధికారులు కె.వి.వి.వై.ఎస్.నారాయణ, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, శ్రీకాంత్,నారాయణపాత్రుడు పాల్గొన్నారు.

కంచరపాలెం: స్థానిక శాంతినగర్‌లో నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్, రమణ, జీవీ రమణ పాల్గొన్నారు.

➡ జీవీఎంసీ 57వ వార్డు సుభాష్‌నగర్‌లో వార్డు కార్పొరేటర్ ముద్రు వాణి నానాజీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.


ఎయిర్‌పోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి డైరెక్టర్ పురుషోత్తం


ఎస్‌పీడీలో జెండాకు వందనం చేస్తున్న ఫైర్ సిబ్బంది


62వ వార్డులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు


విద్యార్థులతో ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్‌మైంగీ


ఆర్‌కే పురం వద్ద దేశభక్తిని చాటుతూ యువత కట్టిన వంద అడుగుల జెండా


58వ వార్డులో..


60వ వార్డులో ..


61వ వార్డులో..


స్వామి వివేకానంద పాఠశాలలో విద్యార్థుల నృత్యప్రదర్శన


హెచ్‌పీసీఎల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈడీ రామకృష్ణన్


కోరమాండల్‌లో ప్రసంగిస్తున్న యూనిట్ హెడ్ శ్రీనివాసరావు

క్లుప్తంగా

అజంతా పార్క్‌లో సీసీ కెమెరాలు ప్రారంభం


సీసీ కెమెరాల విజువల్‌ను మానిటర్‌లో పరిశీలిస్తున్న సీఐ ప్రభాకర్

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు అజంతా పార్క్‌లో సీసీ కెమెరాలను గోపాలపట్నం సీఐ ఎస్‌వీ ప్రభాకర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల నేరాలను అరికట్ట వచ్చన్నారు. కాలనీ అసోసియేషన్లు పోలీసులతో సహకరించి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. పార్కులో కెమెరాలు ఏర్పాటు చేసిన అజంతా పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కాలనీ వాసులను ఆదర్శంగా తీసుకుని మిగిలిన ప్రాంతాల వారు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి అల్లు గోవిందరావు, అధ్యక్షుడు టీపీ సన్యాసిరావు, సభ్యులు, ఎస్ఐ సీహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

యాచకుడి మృతి


మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలిస్తున్న దృశ్యం

గోపాలపట్నం: గోపాలపట్నం రైతు బజారు ప్రాంగణంలోని 92వ వార్డు శానిటరీ కార్యాలయం వద్ద శుక్రవారం గుర్తు తెలియని యాచకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. శానిటరీ సిబ్బంది శుక్రవారం గమనించి పోలీసులకు సమాచారమందించారు. పోలీసులు ఆరా తీయగా కొన్నేళ్లుగా గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో యాచన చేసుకుంటూ జీవిస్తున్నాడని గుర్తించారు. మృత దేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. వివరాలు తెలిసిన వారు సమాచారమివ్వాలని గోపాలపట్నం పోలీసులు కోరారు.

కళ్లెదుట మృత్యువు.. పరిమళించిన దాతృత్వం

కొద్దిరోజుల్లో మరణిస్తానని తెలిసి ఓ వ్యక్తి నేత్రదానం


శివాజీ(ఫైల్)

పెందుర్తి: అతని దాతృత్వం ముందు మృత్యువు కూడా చిన్నబోయింది. కళ్లెదుటే మరణం కనిపిస్తున్నా అతని మనసు మాత్రం మరో ఇద్దరికి వెలుగునిచ్చేందుకే పరితపించింది. కుటుంబ సభ్యులకు జాగ్రత్తలు చెబుతూనే తాను మరణించిన వెంటనే కళ్లను దానం చేయాలని సూచించారు. పెందుర్తిలో నివాసం ఉంటున్న మద్దాల శివాజీ(65) అనారోగ్యానికి గురయ్యారు. కొద్ది రోజులుగా శరీరం చికిత్సకు సహకరించకపోవడంతో తన మరణం తప్పనిసరని మానసికంగా సిద్ధమయ్యారు. దీంతో పది రోజులుగా 'నేను చనిపోయాక నా కళ్ల దానం ఇవ్వండి.. సాయి హెల్పింగ్ హ్యాండ్స్ శ్రీనుకు కబురు పెట్టండి'అంటూ నిత్యం కుమార్తెలు రమ్య, దీపిక, భార్య అచ్యుతాంబకు సూచించేవారు. శుక్రవారం ఉదయం పరిస్థితి విషమించి శివాజీ కన్నుమూశారు. తండ్రి చివరి కోరిక మేరకు కుమార్తెలు పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు దాడి శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చి తండ్రి నేత్రాలను దానం చేసేందుకు అంగీకారం తెలిపారు. మోహిషిన్ నేత్ర నిధి ప్రతినిధులు శివాజీ నేత్రాలను సేకరించి సురక్షితంగా ఐ బ్యాంక్‌కు తరలించారు.


నేత్రదాన అంగీకార పత్రం అందిస్తున్న శివాజీ భార్య అచ్యుతాంబ, కుమార్తెలు రమ్య, దీపిక

ఘనంగా దేవమాత మోక్షారోపణ ఉత్సవాలు


దేవమాత పల్లకితో బిషప్ చర్చి ఫాదర్లు


దేవమాత విగ్రహం వద్ద మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ పూర్ణిమ, శ్రీధర్

కంచరపాలెం: జ్ఞానాపురంలో శుక్రవారం దేవమాత మోక్షారోపణ మహోత్సవం, 125 సంవత్సరాల జూబ్లీ ఉత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాన్ని తిలకించడానికి అనేక మంది భక్తులు సెయింట్ పీటర్స్ ప్రాంగణంలో పునీత పేతురు ప్రధాన దేవాలయానికి చేరుకున్నారు. దేవమాత మహోత్సవాన్ని పురస్కరించుకుని రెవరెండ్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్ నేతృత్వంలో విశాఖ అగ్ర పీఠాధిపతుల రెవరెండ్ ఫాదర్ డాక్టర్ ఉడుముల బాలశౌరి, విశ్రాంత అగ్ర పీఠాధిపతులు రెవరెండ్ మల్లవరపు ప్రకాష్ దివ్యబలిపూజ, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా పతాకావిష్కరణ, దివ్యపూజా బలి నిర్వహించారు. పీపీసీ అధ్యక్షుడు ముసురు రాజేష్, ఫాదర్లు విమల్‌రాజ్, ప్రేమ్‌కుమార్, పరంజ్యోతి, బోగి సంజీవ్, లాము జయరాజు, సంఘాల ప్రతినిధులు శేషుబాబు, కమిటీ సభ్యులు ఫ్రాన్సిస్, మీసాల స్వర్ణలత, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.50 లక్షలతో మొక్కల ఏర్పాటు..

జ్ఞానాపురంలో జరుగుతున్న మరియమాత మోక్షరోపణ, 125 సంవత్సరాల జూబ్లీ మహోత్సవాలకు వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ రూ.1.50 లక్షలతో వార్డులోని పలు వీధుల్లో గల ఆర్చిలు, విగ్రహాల వద్ద మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కార్పొరేటర్ పూర్ణిమ తెలిపారు. వార్డు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ, దేవమాత ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.

బ్యాడ్మింటన్ విజేతలకు అభినందన


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పి.వి.సురేష్

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెం వాకింగ్ పార్కులో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ అభినందించారు. ప్రతిభ చూపిన ప్రతి ఒక్క క్రీడాకారుడు భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

అప్పన్నకు విశేషంగా నిత్యకల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శుక్రవారం ఆర్జిత సేవలు వైభవంగా జరిగాయి. ఉదయం 9.30 నుంచి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ బేడామండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణాన్ని నిర్వహించారు.

సేవలకు గుర్తింపు


అవార్డు అందుకుంటున్న మద్రి సత్యనారాయణ

కంచరపాలెం: స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా శుక్రవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా విశిష్ట సేవలు అందిస్తున్న మద్రి సత్యనారాయణ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.


రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న సీఐ గొలగాని అప్పారావు

మల్కాపురం: నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర మంత్రి సత్యప్రసాద్ చేతుల మీదుగా మల్కాపురం సీఐ గొలగాని అప్పారావుయాదవ్ ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఇదే స్టేషన్‌లో కానిస్టేబుల్ మురళీ కూడ ప్రశంసా పత్రాన్ని మంత్రి చేతుల మీదుగా స్వీకరించారు.

స్త్రీ శక్తి పథకం ప్రారంభం

గోపాలపట్నం: స్త్రీ శక్తి పథకాన్ని ప్రభుత్వ విప్ గణబాబు శుక్రవారం సాయంత్రం గోపాలపట్నంలో ప్రారంభించారు. ఆయన గోపాలపట్నం నుంచి ములగాడ వరకు ప్రయాణం చేసి మహిళలతో మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాడి వెంటరమేష్, బొమ్మిడి రమణ, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విప్ గణబాబు

భీమవరం బుల్స్ బేజారు

వారియర్స్ విజయం

విశాఖ స్పోర్ట్స్ : ఏపీఎల్ నాలుగో సీజన్‌లో భాగంగా శుక్రవారం వైఎస్సార్ స్టేడియంలో జరిగిన రెండో మ్యాచ్‌లో భీమవరం బుల్స్‌పై తుంగభద్ర వారియర్స్ విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 18 ఓవర్లకు కుదించగా తొలుత బ్యాటింగ్ చేసిన తుంగభద్ర వారియర్స్ 6 వికెట్లు కోల్పోయి 151 పరుగులు చేసింది. జ్ఞానేశ్వర్ (24), ప్రశాంత్(40), కెప్టెన్ మహీప్‌కుమార్(41) రోహిత్ (24) బ్యాటింగ్‌లో రాణించగా.. సత్యనారాయణ రెండు,శివ, తేజస్వి, హేమంత్ ఒకో వికెట్ తీశారు. 152 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భీమవరం బుల్స్ 28 పరుగులకే ఆరు వికెట్లు చేజార్చుకుంది. ఈ దశలో శ్రవణ్‌కు సాత్విక్(43) తోడై స్కోర్‌ను 122కు చేర్చారు. చివరికి 18 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 138 పరుగులుతో ఇన్నింగ్స్ ముగిసింది. శ్రావణ్ 76 పరుగులతో నిలిచాడు. సౌరబ్ నాలుగు, శశికాంత్, స్టీఫెన్ చెరో రెండు వికెట్లు తీశారు. తొలుత వైఎస్సార్ స్టేడియంలో ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ కార్యదర్శి సానా సతీష్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు.

వర్షంతో ఏపీఎల్ మ్యాచ్ రద్దు : రాయల్స్ రాయలసీమ- సింహాద్రి వైజాగ్ లయన్స్ మధ్య జరగాల్సిన తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఇరు జట్లకు ఒకో పాయింట్‌ను కేటాయించారు.